హైదరాబాద్‌లోని జ్యోతిరావుపూలే భవనంలో మొదటిసారి కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో జోగుళాంబ గద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రితిరాజ్, అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ పాల్గొన్నారు.
– గద్వాల,డి సెంబర్24

తైక్వాండో విజేతలకు అభినందన

కరాటే విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, డిసెంబర్ 24: తాండూర్‌లో ఈనెల 21, 22న నిర్వహించిన అండర్–14,17 విభాగాల్లో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో విజేతలైన తైక్వాండో విద్యార్థులను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందించారు. వనపర్తి పట్టణంలో తైక్వాండో అసోసియేషన్ పక్షాన మొత్తం 14మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా అందులో 8మంది విద్యార్థులు విజయం సాధించారని, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన మాస్టర్స్ మహేశ్, స్వామి, వెంకటేశ్, కిషన్, వెంకటేశ్, శివ, కృష్ణను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు కేవలం చదువుపైనే కాకుండా క్రీడలపై కూడా దృష్టిసారిస్తే ప్రపంచ విజేతలు కాగలరని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది ఉన్నత స్థానంలో నిలువవచ్చని సూచించారు. అదేవిధంగా దాచలక్ష్మయ్య పంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న జోడో ఖాన్ కరాటే పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పీఈటీ సుజాత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చందర్, కౌన్సిలర్లు నారాయణ, బండారు రాధాకృష్ణ, సత్యంసాగర్, మాస్టర్లు ఉన్నారు.

జోగుళాంబ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

అలంపూర్, డిసెంబర్ 24: జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ ఆదివారం కొనసాగింది. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతోపాటు ఆదివారం సెలవుదినం కావడంతో శక్తిపీఠానికి భక్తులు పోటెత్తారు. వ్యాపారులు, ఉద్యోగులకు సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొన్నారు. ఆలయాల సమీపంలోని తుంగభద్ర నదిలో భక్తులు స్నానాలు ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆలయంలో అభిషేకాలు, అమ్మవారి ఆలయంలో అర్చనలు మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఉండవెల్లి, డిసెంబర్ 24: మండల కేంద్రంలోని వీఆర్ కాలనీకి చెందిన గోపాల్ నెల రోజుల కిందట మృతిచెందాడు. 1995–96బ్యాచ్ పదో తరగతి స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు బాలస్వామి, తిరుపతినాయుడు, సుధాకర్‌రెడ్డి, స్వాములు, నాగేందర్, ప్రభాకర్, గోవర్ధన్,వెం కటేశ్వర్లు పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు తప్పిన ప్రమాదం

ధరూరు, డిసెంబర్ 24: తాసీల్దార్ వహీదాఖాతున్‌కు ప్రమాదం తప్పింది. శనివారం సాయంత్రం విధులు ముగించుకొని గద్వాలకు వెళ్తుండగా.. పారుచర్ల స్టేజీ సమీపంలో ఆమె కారు ఎద్దుల బండిని ఢీకొట్టింది. రాత్రి కావడంతో లైట్లు లేనందున కారు ప్రమాద వశాత్తు బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తాసీల్దార్‌కు ఎలాంటి ప్రమాదమేమి జరుగ లేదు, కారు మాత్రమే స్వల్పంగా డ్యామేజీ అయింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CC CAMERAS
★ CC TV's set కేవలం 8,999/- మాత్రమే 4 no's Cam's, I XVR, 500 GB HDD, 40 Mtr. Cable, Cell No.**6303105278, 9866794809.**
NT-MBNR

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రియాములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మహిమాన్వితం.. హనుమత్ వ్రతం

- వైభవంగా హనుమత్ వత్రం
- స్వామివారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ
- హనుమత్ వ్రతం కథను వివరించిన అర్చకులు

మల్దకల్, డిసెంబర్ 24: ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభు లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సావాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారి ఆలయంలోని హనుమాన్ ఆలయంలో హనుమత్ వ్రతం వైభవంగా నిర్వహించారు. వేదపండితులైన మధుసూదనాచార్యులు. రమేశాచారి, రవిచారి, భీంసేనాచారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమత్ వ్రతం కథను చదివి భక్తులకు వినిపించారు. అనంతరం స్వామివారి ముందు ఉంచిన హనుమత్ ధారాలను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి, శేషదాస వంశస్థులు ధీరేంద్రదాస్, రాఘవేంద్రదాస్, శ్రీధర్, బాబురావు, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అరవిందరావు, వెంకోబరావు, ముకుందరావుతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్దకల్ ఆలయంలో హనుమత్ వ్రతం నిర్వహిస్తున్న అర్చకులు

ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సావాలను పురస్కరించుకొని ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి హంస వాహనంపై గ్రామంలోని దశమి కట్ట వరకు ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారికి బిందెసేవ, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఊరేగింపులో భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పూజారులు పాల్గొన్నారు.

అడవి ఆంజనేయ స్వామి ఆలయంలో..

మండల కేంద్రంలోని అడవి ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ వ్రతం సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు బాబురావు, శశాంకా, వంశీ ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, డిసెంబర్ 24: గట్టులోని పూసలపాడు ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమత్‌వ్రతాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి పంచా మృతా భిషేకం, తులసీ పూజ, పుష్పార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మహిమాన్వితుడిగా భావించే ఆంజనేయుడిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకొని పూజలు నిర్వహించారు. స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామివారికి పూజలు చేశారు.

గట్టు పూసలపాడుఆ లయంలో హనుమత్‌వ్రతంని ర్వహిస్తున్నఅర్చకుడు

మల్దకల్‌లో హంస వాహనంపై ఉత్సవవిగ్రహాలఊ రేగింపు

లీగల్‌సెల్ జిల్లా సెక్రటరీగా ఎన్నిక

ఆత్మకూరు, డిసెంబర్ 24: బ్రాహ్మణసంఘం లీగల్ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది దివాన్జీ అశోక్‌కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల్లో అశోక్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బ్రాహ్మణ పరిషత్ ప్రతినిధులు తెలిపారు. జిల్లా లీగల్‌సెల్‌లో దివాన్జీ అశోక్‌కుమార్ వరుసగా రెండోసారి ఎన్నిక కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. దివాన్జీ అశోక్‌కుమార్ బ్రాహ్మణ సంఘానికి చేస్తున్న సేవలకుగానూ జిల్లా వ్యాప్తంగా ఆయన్ను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. సంఘానికి సేవ చేసేందుకు మరోసారి తనకు అవకాశం కల్పించడంపై బ్రాహ్మణ మేధావులు, సమాజానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కరాటే పోటీలో కనిమెట్ట విద్యార్థుల ప్రతిభ

కొత్తకోట, డిసెంబర్ 24: వనపర్తి జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ మెమోరియల్ రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కనిమెట్ట గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటినట్లు మాస్టర్ పరమేశ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అండర్ –15 కటాస్ విభాగంలో నరుకుల కార్తీక్ బంగారు పతకం, అండర్–13 విభాగంలో రాంచరణ్ వెండి పతకం, అండర్–12 విభాగంలో బోయ చరణ్, ఈశ్వర్ బంగారు పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను గాడ్స్ ఆన్ వారియర్స్ కరాటే క్లబ్ ఫౌండర్ ఎస్.కే.నబీ, పరమేశ్ తదితరులు అభినందించారు.

వైద్య శిబిరం విజయవంతం

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 24: మండలంలోని మానాజీపేటలో ఆదివారం హెల్త్ ఫర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైందని సర్పంచ్ సతీశ్‌కుమార్ చెప్పారు. వైద్యశిబిరంలో శ్రీ చిల్డ్రన్స్ దవాఖాన వైద్యులు రాఘవేంద్రకుమార్, శరత్, రాఘవేందర్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యపరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామచంద్రయ్య, వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మతసామరస్యం ఆవశ్యకతపై వివరించాలి

పాన్‌గల్, డిసెంబర్ 24: తల్లిదండ్రులు, మేధావులు యువతకు మత సామరస్యం ఆవశ్యకతపై వివరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతూరి శ్రీరాం అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లిలో ఆదివారం నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనం కోసం బీజేపీ గ్రామీణ యువతలో దేశభక్తి, హిందూమతం, ధర్మంపేరుతో పరమత విద్వేషాన్ని నింపుతోందన్నారు. మత విద్వేషం వల్ల శాంతి, అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి అవరోధం ఏర్పడుతుందన్నారు. యువత మత్తు పదార్థాలు, తాగుడు, జూదం, మహిళలపై వేధింపులకు పాల్పడడం వంటి దురలవాట్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు వారి కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాకం బాలస్వామి, నాయకులు సహదేవుడు, రాముడు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయుడును కలిసిన ఫర్టిలైజర్లు

అయిజ, డిసెంబర్ 24: అలంపూర్ ఎమ్మెల్యే విజయుడును అయిజ మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధినేత యుంగేధర్‌రెడ్డి ఆదివారం కర్నూల్‌లోని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందజేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా విజయుడును కలిసి ఫర్టిలైజర్ దుకాణాదారులు పడుతున్న ఇబ్బందులు, రైతులకు అవసరమైన ఎరువులను దుకాణాల్లో అందుబాటులో ఉంచేవిధంగా చూడాలని ఎమ్మెల్యేను కోరినట్లు యుగేంధర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ యజమాని శాంతినగర్ హన్మంతురెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేవిజ యుడుకుపూ లబోకేను అందజేస్తున్న ఫర్టిలైజర్లు

దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొత్తకోట, డిసెంబర్ 24 : మండలంలోని కానాయపల్లి, రాయినిపేట గ్రామాల్లో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్‌రెడ్డి క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే క్రైస్తవులకు అతి పెద్ద పండుగ క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రావుల సురేందర్‌నాథ్‌రెడ్డి, మేస్త్రీశ్రీను, కృష్ణారెడ్డి, జితేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వేముల శ్రీనివాస్‌రెడ్డి,బోయేజ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఖిల్లా'కు అయోధ్య రాముడి అక్షింతలు

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 24: మండలానికి ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలు చేరినట్లు రామ భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో నిర్మితమైన రామ మందిరం జనవరి ప్రారంభం కానుండడంతో రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా వేయనున్న అక్షింతలను జనవరి 1 నుంచి 15 వరకు ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ రామ మందిర ప్రతిష్ఠాపనలో పరోక్షంగా పాల్గొని రాముడికి అక్షింతలు

అక్షింతలుఖిల్లా కుతీ సుకొచ్చిన రామ భక్తులు

సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ అసోసియేషన్ సమావేశంలో వనపర్తి పీఈటీలు

సమావేశానికిహా జరైనవన పర్తిపు ట్‌బాల్‌పీ ఈటీలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 24: హైదరాబాద్‌లోని నిజాం క్లబ్‌లో నిర్వహించిన ఫుట్‌బాల్ అసోసియేషన్ సమావేశంలో వనపర్తి వ్యాయామ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఆదివారం రాష్ట్ర సమావేశం నిర్వహించగా వనపర్తి జిల్లా నుంచి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కృష్ణకుమార్‌రెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందిమల్ల తిరుపతి, రాజేందర్ హాజరయ్యారు. వివిధ అంశాలపై సమావేశంలో చర్చించినట్లు వారు చెప్పారు.

ఆర్టీసీ ఉద్యోగి మృతితో పెబ్బేరులో విషాదం

పెబ్బేరు, డిసెంబరు 24: పెబ్బేరుకు చెందిన ఆర్టీసీ ఉద్యోగి యుగేంధర్ (55) ఆదివారం విధి నిర్వహణలో గుండెపోటుకు గురై మృతి చెందడంతో స్థానికంగా విషాదం నెలకొంది. ఆయన గద్వాల డిపోలో కంట్రోలర్‌గా పనిచేస్తూ భోజన విరామ సమయంలో అస్వస్థతకు గురై మృతిచెందాడు. పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామితోపాటు పలువురు నాయకులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

ఆర్డీఎస్ ఆనకట్టలో 3 అడుగులు

అయిజ, డిసెంబర్ 25: కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టలో నీటి నిల్వ 3 అడుగులకు చేరుకున్నది. ఎగువ నుంచి నీటి పారుదల నిలిచిపోవడంతో ఆనకట్టలో నీటిమట్టం క్రమేపీ తగ్గుతోంది. ఆదివారం ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో నిలిచిపోగా, ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 55 క్యూసెక్కులు చేరుతోంది. ప్రస్తుతం ఆనకట్టలో 3అడుగుల మేర నీటినిల్వ ఉన్నట్లు ఆర్డీఎస్ ఏఈ రాందాస్ తెలిపారు. తుమ్మిళ్ల పథకం పంప్ ద్వారా నీటి విడుదల కొనసాగుతుందన్నారు.

వెండి కలశం వితరణ

అలంపూర్, డిసెంబర్ 24: జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు ఏపీకి చెందిన సీహెచ్ఎస్ఎన్ రాజు(ఎస్‌అండ్‌ఎస్ ఎలక్ట్రికల్స్) ఆదివారం వెండి కలశం వితరణ చేశారు. 642 గ్రాముల బరువున్న వెండి లోహపు కలశం సుమారుగా రూ.56వేలు ఉండవచ్చని ఆలయ ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. దాతలకు దేవస్థానం తరపున అమ్మవారి ప్రసాదాలను ఆలయ ఈవో అందజేశారు.

శతాధిక వృద్ధురాలు మృతి

పాన్‌గల్, డిసెంబర్ 24: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన వంగూరు కురువమ్మ(101) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. ఆమె భర్త గతంలోనే మృతి చెందాడు. వారికి కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. శతాధిక వృద్ధురాలు కురువమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ మేస్త్రీ రాములు, ఉపసర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ నాయక్ ఆమె బౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వ్యక్తి ఆత్మహత్య

ఉండవెల్లి, డిసెంబర్ 24: వ్యాధి నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. ఎస్సై బాలరాజు కథనం ప్రకారం.. ఉండవెల్లి మండలం తక్కశీలకు చెందిన తెలుగు వెంకట్రాముడు(65) మూడేండ్లుగా పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్ని మందులు వాడిన వ్యాధి తగ్గకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వచ్చి చూడగా.. అప్పటికే మృతిచెంది ఉన్నాడు. మృతుడికి ఇద్దరు కుమారులు, కూతురు భార్య లక్ష్మీదేవి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

6నుంచి ఓటర్ల నమోదు

అయిజ, డిసెంబర్ 24: జనవరి 6వ తేదీ నుంచి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ చేపట్టనున్నట్లు తాసీల్దార్ సాహెదా బేగం ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తప్పొప్పుల సవరణ, చిరునామాల మార్పు తదితర అంశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. 2024, జనవరి 1వ తేదీలోగా 10ఏండ్ల నిండినవారు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 6న ఓటర్ల ముసాయిదాను ప్రచురించి అదేరోజు నుంచి 22వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. స్వీకరించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 వరకు పరిష్కరించి డాటాబేస్‌లో అప్‌డేట్ చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రచురిస్తారని పేర్కొన్నారు. అక్టోబర్ 1లోగా 18ఏండ్లు నిండుతున్నవారూ ముందస్తుగా పేరు నమోదుకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. అవకాశాన్ని పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

దప్పు కళాకారులను ప్రోత్సహించాలి

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 24: దప్పు వాయిస్తు జీవనం సాగిస్తున్న కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని సంఘం మండల నాయకుడు సామన్య అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలో దప్పు కళాకారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమాలుద్దీన్‌పూర్ వెంకట్‌రెడ్డి, వెంకటాంపల్లి సురేందర్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో పండుగలు, శుభకార్యాలకు దప్పు వాయించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందుకు కళాకారులు కొత్త కొత్త దరువులు నేర్చుకోవాలన్నారు. దప్పు వాయిద్యంపై జీవనం గడుపుతున్న కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘం నాయకులు, మండల, గ్రామకమిటీ నాయకులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌వే డుకలకువే ాయే..

- సర్వాంగసుందరంగా చర్చిల ముస్తాబు

అయిజ, డిసెంబర్ 24: క్రైస్తవుల పవిత్ర పండుగైన క్రిస్మస్ వేడుకలకు వేళ్లెంది. క్రిస్మస్ వేడుకలను సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనేందుకు క్రైస్తవులు సిద్ధమవుతున్నారు. అయిజ పట్టణంతోపాటు మండలంలోని ఉత్తనూర్, ఉప్పల, కొత్తపల్లి, సింధనూర్, జడదొడ్డి, ఉప్పల క్యాంప్, పులికల్, మేడికొండ తదితర గ్రామాల్లోని చర్చీల్లో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఇందుకోసం చర్చీలు ఇప్పటికే సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. పండుగ సందేశాలు ఇవ్వడానికి ప్రసిద్ధిగాంచిన పాస్టర్లను ఆహ్వానించి సందేశం ఇప్పించేందుకు క్రైస్తవులు సిద్ధమయ్యారు. దీంతో ప్రార్థనా మందిరాలు ఆధ్యాత్మిక పరిమళాలుగా వెదజల్లనున్నాయి. అయిజ పట్టణంలోని ఎంబీ చర్చి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రంగురంగుల విద్యుద్దీపాలంకరణ చేశారు.

క్రిస్మస్ కోలాహలం..

మున్సిపాలిటీతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ కోలాహలం కనిపించింది. క్రిస్మస్ పండుగ సోమవారం జరగనుండగా క్రైస్తవులు కొత్త దుస్తులు కొనుగోలు చేశారు. పట్టణంలోని పలురకాల దుకాణాలు ఆదివారం క్రైస్తవులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రతిఒక్కరూ నూతన వస్త్రాల కొనుగోలు, పిండివంటలు చేసుకునేందుకు సరకులను కొనుగోలు చేశారు. అలాగే ఇండ్లపైన నక్షత్ర అలంకరణ, క్రిస్మస్ ట్రీలను, కేక్‌లను కొనేందుకు క్రైస్తవులు ఆరాటపడుతున్నారు. మార్కెట్‌లో నక్షత్రాల అలంకరణ బొమ్మలు దుకాణా యజమానులు విక్రయాలకు పెట్టారు. ఎవరి స్థాయిలో వారు క్రిస్మస్ వేడుకలను జరుపుకొనేందుకు క్రైస్తవులు సిద్ధమవుతున్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

కొత్తకోట, డిసెంబర్ 24: పట్టణంలోని క్రిస్మస్ వేడుకలకు చర్చీలు ముస్తాబయ్యాయి. విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేశారు. పట్టణంలోని ప్రధానమైన ఎంబీ చర్చి, సియోన్ చర్చి, ఎలోన్‌చర్చితోపాటు మరికొన్ని చర్చీలను ముస్తాబు చేశారు. వారం రోజుల నుంచి చర్చీలను విద్యుద్దీపాలంకరణతో ముస్తాబు చేసి అందులో ఆటపాటలతోపాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఫాస్టర్లు తెలిపారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వివిధ పార్టీల రాజకీయ నాయకులు వేడుకల్లో పాల్గొంటారు.

ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

మదనాపురం, డిసెంబర్ 24: క్రిస్మస్ వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎంపీపీ పద్మావతి అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన కానుకలను ఆదివారం తాసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రైస్తవులకు తాసీల్దార్ అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పద్మావతి హాజరై మాట్లాడుతూ.. పండుగపూట ప్రతిఒక్కరూ ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో

మదనాపురంలో లబ్ధిదారులకు క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న తాసీల్దార్

కొత్తకోటలో ముస్తాబైన ఎంబీ చర్చి

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు కొనసాగుతుండడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.

విద్యుద్దీపాలంకరణలో అయిజ ఎంబీ చర్చి